జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం 8 అక్టోబర్ 2026 పేజీలు : 8

## టీసీ ఇవ్వకుండా విద్యార్థినిని వేధిస్తున్న ప్రైవేట్ కాలేజీ

- అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు



### ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల

## పేదల సొంతింటి కల

# సాకారం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

నవంబర్ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి

లబ్ధిదారులకు సకాలంలో నిర్మాణం బిల్లుల చెల్లింపు

వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు - మిగతా2లో

# లష్కర్ పోస్టు...
# లక్షల పంచాయతీ...!




తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 7:

పోస్టు చిన్నదే.. పంచాయతీ మాత్రం లక్షల్లోనట..! తిరుమలాయపాలెం మండలంలో లష్కర్ పోస్టు చుట్టూ సాగినట్లు చెబుతున్న వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇంతకాలం నాలుగు గోడల - మిగతా3లో

### అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిందే..

## లేదంటే చర్యలు తప్పవు!



మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాధం

### సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయే

## రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తాం

భూ సేకరణ సర్వేకు రైతులు సహకరించాలి

సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం



# ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం





-మొదటిపేజీ తరువాయి

సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి,లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు.గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ,నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా,నిర్మాణం పూర్తయిన దశల ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇల్లు పూర్తయిన అనంతరం మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వివరించారు.

ఇప్పటికే అర్హత పొందిన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ పోస్టు.. లక్షల పంచాయతీ..!

-మొదటిపేజీ తరువాయి

మధ్య సాగిన వ్యవహారం.. ఇద్దరి మధ్య గొడవతో ఏకంగా కోర్టు గుమ్మం తొక్కినట్లు సమాచారం. దీంతో ఇప్పటివరకు గుట్టుగా ఉన్న వ్యవహారం ఒక్కసారిగా మండలంలో నోళ్లలో నానుతోంది.“పోస్టు ఇప్పిస్తాం.. చూసుకుంటాం” అంటూ మాటలు.. ఆ తర్వాత లక్షల్లో లెక్కలట..! ఓ పత్రికను అడ్డుపెట్టుకుని మండలంలో ఈ వ్యవహారం చలామణి చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోస్టు కోసం ఎవరెవరిని కలిశారు? ఎవరి పేర్లు తెరపైకి వచ్చాయి? ఎంత మొత్తంలో బేరాలు జరిగాయన్నది ఇప్పుడు అసలు పంచాయతీగా మారింది.మొదట్లో “మనలో మనమే చూసుకుందాం” అన్నట్టుగా సాగిన వ్యవహారం.. చివరకు “కోర్టులోనే తేల్చుకుందాం” అనే స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలు బయటపడటంతో ఇంతకాలం దాచినట్లు చెబుతున్న అంశాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

**పోస్టు ఎవరిది..? పైరవీ ఎవరిది..? పంచాయతీ ఎవరిది..?**

అసలు లష్కర్ పోస్టు పేరుతో జరిగిన వ్యవహారంలో డబ్బులు ఎవరి చేతికి వెళ్లాయి? మధ్యలో ఎవరు చక్రం తిప్పారు? పత్రిక పేరు ఎందుకు తెరపైకి వచ్చింది? అన్న ప్రశ్నలు ఇప్పుడు మండలంలో హాట్‌టాపిక్‌గా మారాయి.

ఇప్పటివరకు “గుసగుసల వ్యవహారం”గా ఉన్నది.. గొడవ పుణ్యమా అని “గుమ్మం దాటిన కథ”గా మారిందన్న చర్చ సాగుతోంది. అయితే ఈ వ్యవహారంలో వినిపిస్తున్న ఆరోపణలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. కోర్టులో ఉన్న అంశాలు, ఇరువర్గాల వాదనలు వెలుగులోకి వస్తే లష్కర్ పోస్టు వెనుక అసలు కథ ఎంత..? పంచాయతీ ఎంత..? అన్నది తేలే అవకాశం ఉంది.

## సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తాం

**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 7** కామేపల్లి మండలంలోని సీతారామ ప్రాజెక్టు కాలువల కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తామని రైతులందరూ భూసేకరణ సర్వేకు సహకరించాలని సీతారాం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం విజ్ఞప్తి చేశారు బుధవారం మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కొండాయిగూడెం, పొంగినేపల్లి, రెవిన్యూ గ్రామాల రైతులు సీతారామ ప్రాజెక్ట్ కాలువల రైతులు భూసేకరణ అవగాహన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా పదివేల ఎకరాల సాగు భూమికి గోదావరి జలాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.

కొమ్మినేపల్లి, కొండాయిగూడెం రెవిన్యూ గ్రామాల పరిధిలో కాలువల నిర్మాణాలకు 100 ఎకరాల భూమిని సేకరించినట్లు వెల్లడించారు. రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం భూమి విలువకు అదనంగా మూడు రేట్లు రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు భూమితో పాటు అందులో ఉండే ఆస్తులకు కూడా విలువ కట్టించి పరిహారం అందించడం జరుగుతుందని వివరించారు రైతులు అందుబాటులో ఉండి ఫీల్డ్ లో సర్వేకు సహకరించాలని తమ తమ భూముల వివరాలు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు. సీతారామ ప్రాజెక్ట్ ఇరిగేషన్ డి ఈ మోతీలాల్. డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్. సర్పంచ్ అనురాధ. ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున రావు. జిపిఓ కందయ్య. పంచాయతీ కార్యదర్శి శంకర్ రెవెన్యూ గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిందే.. లేదంటే చర్యలు తప్పవు!



మధిర ప్రజా జ్యోతి మధిర మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.బుధవారం మధిర పట్టణంలోని 20వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు విజయకుమారి,మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్,వివిధ శాఖల అధికారులతో కలిసి చైర్ పర్సన్ పర్యటించారు.వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ,ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని,అధికారులే స్వయంగా వార్డుల వారీగా పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ పూడికతీత, వీధి దీపాలు ఇలా ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని హెచ్చరించారు.అండర్ డ్రైనేజీ కోసం తవ్విన సీసీ రోడ్ల స్థానంలో నూతన రోడ్ల నిర్మాణానికి సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి,ఆ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గేదెల రుణాల జాబితాలో అవకతవకలు

**అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలంటూ సర్పంచుల వినతి**



**ముదిగొండ నవంబర్ 7(ప్రజా జ్యోతి )** మండలంలోని వల్లాపురం, అమ్మపేట, చిరుమర్రి, మల్లన్నపాలెం, యాడవల్లి లక్ష్మీపురం, పండ్రేగుపల్లి, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో ఇందిరా క్రాంతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అందించే గేదెల రుణాల లబ్ధిదారుల ఎంపికపై ఆయా గ్రామాల సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల పేర్లకే మన ప్రాధాన్యత ఇస్తున్నారని వారు ఆరోపించారు. నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని కోరుతూ ఎంపీడీవోకు ఆయా గ్రామాల సర్పంచులు వినతిపత్రం అందజేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు



**ముదిగొండ నవంబర్ 7(ప్రజా జ్యోతి )** మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బొడ్డ జ్యోతి అనే మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. బుధవారం తన మనవరాలిని స్కూల్ బస్సు ఎక్కించిన అనంతరం రోడ్డు దాటుతుండగా మల్లాపురం వైపు నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆమెను ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు వెంటనే ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ అధిక వేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి





**సత్తుపల్లి అక్టోబర్07(ప్రజా జ్యోతి)** గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సత్తుపల్లి సిడిపిఓ సత్యావతి అన్నారు. బుధవారం పట్టణంలోని అయ్యగారి పేట..2 లో పోషణ్ మాసోత్సవ కార్యక్రమాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హాజరైనారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గర్భిణీలకు, చిన్నారులకు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు చేపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీగా నమోదు అయిన దగ్గరనుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేపించుకోవాలని, అదేవిధంగా అంగన్వాడీలో నమోదు కావాలని,అంగన్వాడి సెంటర్ నుంచి పౌష్టికాహారం పాలు, గుడ్లు అందిస్తున్నామని,దీని ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని, తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం తయారు చేసుకునే విధానాన్ని గర్భిణీలకు తల్లులకు క్షుణ్ణంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ,ఆశా వర్కర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఎస్.ఎస్.సి ఇంటర్ అడ్మిషన్లకు ఈ నెల 12 వరకు అవకాశం



**కల్లూరు అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ పదవ తరగతి (1ఓప్ర) మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువు ఈ నెల 12వ తేదీ వరకు ఉందని విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ కో-ఆర్డినేటర్ ఎస్.కె. ఇస్మాయిల్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడిస్తూ... ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల వల్ల పాఠశాల స్థాయిలో చదువు మానేసిన విద్యార్థులు మరియు ఇతరులు తమ తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా, తీరిక సమయంలో పాఠ్యాంశాలను చదువుకుంటూ ఉత్తీర్ణత సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ కో-ఆర్డినేటర్ ఎస్.కె. ఇస్మాయిల్ ని సంప్రదించగలరని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9985835115, 9030835115

## కాంగ్రెస్ పార్టీ కి యంఎల్సి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రాడ్యుయేట్స్ ఎండగట్టాలి**

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**



**బోనకల్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** గత శాసనసభ ఎన్నికల్లో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రతి పట్టభద్రుడు తమ ఓటు నమోదు చేసుకోవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం బోనకల్ మండల కేంద్రంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమల్ రాజు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగుల ను మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆరు డిఎ లను పెండింగ్ పెట్టి ఎన్నికల కోసం ఇప్పుడు రెండు డిఎ లు ఇస్తున్నారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలను గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎండగట్టాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ టి సి బానోత్ కొండ , మోదుగుల నాగేశ్వరరావు, మండల నాయకులు వేమూరి ప్రసాద్, ఇటికల శ్రీనివాస రావు, బందం నాగేశ్వరరావు , బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, కాకాని శ్రీనివాస రావు, యంగల కనకయ్య, గద్దల వెంకటేశ్వర్లు, కొనకంచి నాగరాజు ,యనమద్ది శ్రీనివాస రావు, నజీర్, నరేష్, శేఖర్ తేళ్ళూరి రమేష్ ,రాజారావు, బందం రంగ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన పి.సి, పి.ఎన్.డి.టి

# జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో గల ప్రేరణ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు అధ్యక్షతన పి.సి, పి.ఎన్.డి.టి చట్టం అమలుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు,అల్ట్రాసౌండ్ యంత్రాల నిర్వహణ, నిబంధనల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా నూతన రిజిస్ట్రేషన్లు,రెన్యూవల్స్, పరికరాలు మరియు సిబ్బంది మార్పులకు సంబంధించిన దరఖాస్తులపై చర్చించి, వాటి తనిఖీ నివేదికలను పరిశీలించారు.సమావేశంలో చర్చించిన ముఖ్య వివరాలు నూతన స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లు కొత్తగా నూతన స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ కోసం 3 దరఖాస్తులు రాగా, గతంలో పెండింగ్‌లో ఉన్న 12 దరఖాస్తులతో కలిపి మొత్తం 15 దరఖాస్తులపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.వీటిలో ఇప్పటివరకు 5 ఆసుపత్రులు 5 అల్ట్రాసౌండ్ కేంద్రాల ప్రాథమిక క్షేత్రస్థాయి తనిఖీలు విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు.రెన్యూవల్స్ స్కానింగ్ కేంద్రాల లైసెన్స్ రెన్యూవల్ కోసం కొత్తగా 1 దరఖాస్తు రాగా,గతంలో పెండింగ్‌లో ఉన్న 9 దరఖాస్తులతో కలిపి మొత్తం 10 దరఖాస్తులు పరిశీలనకు వచ్చాయి.ఇందులో ఇప్పటికే 5 రెన్యూవల్ దరఖాస్తులకు సంబంధించిన తనిఖీలను పూర్తి చేయడం జరిగింది.పరికరాలు, సిబ్బంది మార్పులుస్కానింగ్ యంత్రాలు మరియు సంబంధిత సిబ్బంది వివరాల సవరణల నిమిత్తం కొత్తగా 6 దరఖాస్తులు రాగా,గతంలో ఉన్న 4 దరఖాస్తులతో కలిపి మొత్తం 10 దరఖాస్తులు నమోదయ్యాయి.వీటిలో ఇప్పటివరకు 7 కేంద్రాల క్షేత్రస్థాయి



తనిఖీలు పూర్తి చేయడం జరిగింది.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు పి.సి & పి.ఎన్.డి.టి చట్ట నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ సెంటర్లు,ఆసుపత్రులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి స్కానింగ్ కేంద్రం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో పి.సి & పి.ఎన్.డి.టి కమిటీ సభ్యులు,సంబంధిత అధికారులు డాక్టర్ వేణు మాధవరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఖమ్మం డాక్టర్ ఎల్ వేణుగోపాలరెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సూర్య అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజీ డాక్టర్ కోటేశ్వరరావు ఐ ఎం ఏ సెక్రటరీ,జాగృతి సెక్రటరీ కుమి దిని పాల్గొన్నారు,వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల తనిఖీ



**కల్లూరు అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ల్యాబ్‌లను సత్తుపల్లి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యాలను హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనలను ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి మరియు ల్యాబ్ యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పాల్గొన్నారు.

## వీబీజీ రామ్ జీ పనులు తనిఖీ చేసిన డీఆర్డీవో పీడీ శ్రీరామ్.



**కారేపల్లి, అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :** వీబీజీ రామ్ జీ పనులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని డీఆర్డీవో పీడీ కే.శ్రీరామ్ అన్నారు. బుధవారం సింగరేణి మండలం అప్పాయిగూడెంలో వీబీజీ రామ్ జీ క్రింద చేపడుతున్న నిరంతర కాంటూర్ కందకాలు (సీసీటీ) పనులను పీడీ తనిఖీ చేశారు. అప్పాయిగూడెం పాఠశాలలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్ పిట్ పనులను పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, పనుల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగాఉపాధీ కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పీడీ దృష్టికి సర్పంచ్ దండు ప్రవీణ్ తీసుకెళ్లి వాటికి తగిన పరిష్కారాలు చూపించాలని కోరారు. మేట్ల కు సంబంధించిన పేమెంట్‌ను సకాలంలో చెల్లించాలని, అర్హత కలిగి అవసరం ఉన్న కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. పీడీ వెంట ఏపీడీ లు శ్రీదేవి, చలపతిరావు ఎంపీడీవో బి.పద్మ, సర్పంచ్ దండు ప్రవీణ్, ఏపీవో బి. కోటేశ్వరరావు ఈసీ సుధీర్, కార్యదర్శి బి.కృష్ణవేణి, పాఠశాల హెచ్ఎం సత్యవతి, బీఎఫ్టీ లు వసంత్, రాంబాబు, పార్వతి, మేట్ అజ్మీరా సురేష్, హ్యాండ్ పంపుల మెకానిక్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లావాదేవీలతో అప్రమత్తంగా ఉండాలి.

**కె బి జి బి లో పోలీసుల అవగాహన.**

**కారేపల్లి, అక్టోబర్ 07, ప్రజా జ్యోతి :** ఆన్ లైన్ లావా దేవీలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు



అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కృష్ణ అన్నారు. బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోనికస్తూర్బాగాంధీ బాలిక గురుకుల విద్యాలయంలో కారేపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా లోఆకర్షణీయమైన ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సప్ లో వచ్చే లింక్ లను ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చేయవద్దని ఓపెన్ చేయటం ద్వారా సెల్ ఫోన్ మోసగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోయే అవకాశం ఉందన్నారు.అలాగే రోడ్డు ప్రమాదలు జరగటానికి, చనిపోవటానికి అజాగ్రత్త, హెల్మెట్ లేకపోవటం తోనే అధికంగా ఉన్నాయని తెలిపారు. రోడ్డ ప్రమాదాల నివారణ చైతన్య కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య,ఉపాధ్యాయులు కే.కవిత, జీ.అన్నపూర్ణ, సిహెచ్. ఝాన్సీ, కృష్ణవేణి, విజయ,మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏసుపోగు బాబు**

**బోనకల్, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):** కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో గల వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భవనం నందు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కెవిపిఎస్ జెండాను వీర తెలంగాణ సాయుధ పోరాట భవనం ఎదురుంగా కె వి పి ఎస్ జిల్లా నాయకులు ఏసుపోగు బాబు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవీపీఎస్ ఆధ్వర్యంలో దళితులు




సమస్యలపై అనేక పోరాటాల నిర్వహించిన చరిత్రను కొనియాడారు. భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో దళితులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించి సమస్యల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ ,నాయకులు గుండా గాని రాంబాబు, సంజీవులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఉపాధ్యాయుల పరస్పర సహకారం చాలా కీలకం**

**మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య**

**మండలంలో ఘనంగా ఎఫ్.ఎల్.ఎన్ మండల స్థాయి రివ్యూ మీటింగ్**

**బోనకల్, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):** బోనకల్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం అమలు తీరుపై మండల స్థాయి రివ్యూ మీటింగ్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు బుధవారం అత్యంత ఉత్సాహంగా విజయ వంతంగా జరిగింది. ఈ సమావేశానికి మండల విద్యాధికారులు, సంతోషకరమైన , సమర్థవంతమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలోని ముఖ్య ముఖ్యాంశాలను తెలియజేశారు. ప్రాథమిక తరగతుల్లో (1 నుండి 3 వ తరగతులు) విద్యార్థులు చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణిత భావనలను సులభంగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు అమలు చేస్తున్న బోధనా పద్ధతులపై సమీక్షించారు. బోధనా అభ్యాస సామగ్రి తరగతి గదులలో టి.ఎల్.ఎం వినియోగం విద్యార్థులను కృత్యాల ఆధారంగా బోధించడంపై చర్చించారు. ఈ సందర్భంగా మండల




విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యసన స్థాయిలను మెరుగుపరచడానికి నిరంతరం మదింపు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయించారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి గ్రంథాలయాల సద్వినియోగం, ఉపాధ్యాయుల పరస్పర సహకారం చాలా కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు పాల్గొని లక్ష్యాలను వంద శాతం సాధించడానికి పునరంకితం కావాలని తీర్మానించారు.

# గర్భిణీలు,బాలింతలు పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలి.



**డిపిఓ వినోద్ కుమార్,సిడిపిఓ కే, ఉమా.**

కారేపల్లి, అక్టోబర్ 07, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం సెక్టార్ లోని గాదెపాడు గ్రామంలో, చీ మలపాడు సెక్టార్లో జేత్రాము తండాలో బుధవారం 9 వ పోషణ మాసం కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీపీవో వినోద్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఐసిడిఎస్ సిబ్బంది అందించే పోషకాహారాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, అదేవిధంగా గర్భిణీలకు,తల్లులకు అంగన్వాడి టీచర్లు ఏమి చెప్తున్నారు? ఏ విధమైన ఆహారం పెట్టాలి ఏ విధమైన ఆహారం తీసుకోవాలి అనేది మీకు చెప్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు , సిడిపిఓ ఉమా ఆకుకూరలు ప్రతిరోజు తీసుకోవాలనీ అదేవిధంగా ప్రతిరోజు మునగాకు , కరివేపాకు ఎక్కువగా తీసుకోవాలని మంచి ఆరోగ్యంగా



ఉంటారని పిల్లలకు కూడా ప్రతిరోజు తినిపించాలని, అంగన్వాడి కేంద్రానికి కూడా పిల్లలని ప్రతిరోజు పంపించాలని గర్భిణీలు , బాలింతలు అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పోషకాహార ప్రదర్శన, ఆకుకూరల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్న ప్రాసన , గర్భిణీ స్త్రీలకి శ్రీమంతం కార్యక్రమాలు , పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, ఎం. రవీంద్ర ప్రసాద్ , గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శి కుమార్ , సెక్టార్ సూపర్వైజర్ లు ఈ.గీత బాయి, ఎం. రమణ, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ , స్కూల్ టీచర్స్ , అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీసీ ఇవ్వకుండా విద్యార్థినిని వేధిస్తున్న ప్రైవేట్ కాలేజీ - అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు

**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) అక్టోబర్,7** ఫీజులు చెల్లించినా ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్ ఇవ్వకుండా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారని ఓ విద్యార్థిని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసింది. ఖమ్మం పట్టణానికి చెందిన దాసరి దీపిక తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం... తాను 2021వ సంవత్సరంలో ఖమ్మంలోని పులిపాటి ప్రసాద్ +చీవీ నర్సింగ్ కాలేజీలో జాయిన్ అయ్యింది. మొదటి సంవత్సరం ఫీజు పూర్తిగా చెల్లించింది. అయితే రెండవ సంవత్సరంలో కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేసింది. చదువు మానేసినప్పటికీ కాలేజీ యాజమాన్యం తన ఒరిజినల్ సర్టిఫికేట్లు – టెన్త్, ఇంటర్ మెమోలు, టీసీ ఇవ్వకుండా వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. 4వ సెమిస్టర్ నుండి 5వ సెమిస్టర్ వరకు ఫీజుతో పాటు



పెనాల్టీ కట్టాలని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపింది. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక ఫీజు కట్టలేకపోతున్నానని, తన సర్టిఫికేట్లు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (ఐ×జా) కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినితో పాటు పడిశాల మధుసూదన్ రావు , ఎస్.కె. మస్తాన్ాణాఖా.దుమాల నాగరాజు ఖమ్మం ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి.తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ కేటగిరీల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**డాక్టర్ బి రామారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 99 పోస్టులను కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యమైన సమాచారం మార్గదర్శకాలు పోస్టుల సంఖ్య: 99 నియామక విధానం: కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ప్రాతిపదికనదరఖాస్తు స్వీకరణ తేదీలు: 08-10-2026 నుండి 13-10-2026 వరకు (కార్యాలయ పనివేళల్లో 5.00.పి ఎం దరఖాస్తు చేసుకునే విధానం: అర్హులైన అభ్యర్థులు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ నుండి దరఖాస్తు ఫారమ్ను డౌన్లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్తో పాటు సంబంధిత విద్యార్హతలు, కుల,స్థానికత మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతచేయాలి.దరఖాస్తు సమర్పించాల్సిన చిరునామా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, రూమ్ నం. ఎఫ్ -1, కలెక్టరేట్ కాంప్లెక్స్ వి. వెంకటాయపాలెం, ఖమ్మం.పోస్టుల వివరాలు,విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక నిబంధనలు తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్సైట్ https://khammam.telangana.gov.in/ ను సందర్శించాల్సిందిగా కోరడమైనది. నిర్ణీత గడువు 13-10-2026, 5.00 పి .ఎం .ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు.

## బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు బెంచీల వితరణ

**అందజేసిన మా గ్రామ వాస్తవ్యులు గాదె హరింద్రారెడ్డి**

**అభినందించిన గ్రామ సర్పంచ్ ఈది కనకతార, పాఠశాల ఉపాధ్యాయులు**



**బోనకల్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సౌకర్యం గా కూర్చొని చదువుకొనేందుకు వీలుగా సుమారు 1 లక్ష 40 వేల రూపాయలు విలువ గల 20 బెంచీలను బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామ వాస్తవ్యులు గాదె హరింద్రారెడ్డి విరాళం గా అందజేశారు. వారి సౌజన్యం తో విద్యార్థులకు వాటర్ బాటిల్స్, మిల్క్ గ్లాసెస్ కూడా అందజేశారు. వారి ఈ భూరి విరాళం ను గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈది కనకతార, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు బెంచిలను విరాళంగా అందజేసిన గాదె హరేంద్ర రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు.

## ఒకే చికిత్సతో 5 నుంచి 10 సంవత్సరాల చిన్న వయస్సులా కనిపించండి

హైఫు' స్కిన్ ట్రీట్‌మెంట్ డాక్టర్ రాధికా రాణి స్కిన్ స్పెషలిస్ట్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చర్మ సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ, డాక్టర్ రాధికా రాణి స్కిన్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో హైఫు అత్యాధునిక సౌందర్య చికిత్స అందుబాటులోకి వచ్చింది.?ఈ చికిత్స ద్వారా ఎటువంటి సర్జరీ అవసరం లేకుండానే కేవలం ఒకే ఒక్క సిట్టింగ్‌లో 5 నుండి 10 సంవత్సరాల చిన్న వయస్సు లా కనిపించే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు.

**హైఫు చికిత్స విశేషాలు ప్రయోజనాలు:**

నో-సర్జికల్ ఫేస్‌లిఫ్ట్: ఎటువంటి కోతలు లేదా ఆపరేషన్లు లేని ఫేస్‌లిఫ్టింగ్ చికిత్స.?ఐ లిఫ్ట్, యాంటీ-ఏజింగ్ కంటి రెప్పలను ఎత్తడం, ముఖంపై వయస్సు పెరిగిన సంకేతాలను నివారించడం.ముడతల నివారణ చర్మంపై పడే ముడతలను తొలగిస్తుంది.?చర్మం బిగుతుగా మార్చడం: చర్మాన్ని బిగుతుగా,లిఫ్ట్ చేయడానికి ఉపయోగపడుతుంది.

?ఎటువంటి రెస్ట్ అవసరం లేదు. చికిత్స పూర్తయిన వెంటనే రోజువారీ పనులను యథావిధిగా చేసుకోవచ్చు.?సుదీర్ఘ కాల ఫలితాలు: ఈ చికిత్స ద్వారా పొందే ఫలితాలు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి.

అపాయింట్‌మెంట్‌ల కోసం: న్యూజెన్ క్లినిక్స్ , షేక్‌పేట్.

ఫోన్ నంబర్: 8008322002, రాధిక స్కిన్ హాస్పిటల్ ఖమ్మం

సెల్ నెంబర్ 9121074754

## నూతన సీఐ కరుణాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**రఘునాథపాలెం, ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండల పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన టి. కరుణాకర్‌ను మండల జర్నలిస్టులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రఘునాథపాలెం మండలంలో శాంతిబద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు తావులేని ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ చట్టాన్ని గౌరవించేలా చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు రఘునాథపాలెం జర్నలిస్టుల తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నూతన సీఐ టి. కరుణాకర్‌తో పాటు ఎస్ఐకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీను, సురేష్, యవన, వెంకటేశ్వర్లు, షేక్ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బాదావత్ శ్రీను పిలుపు

అక్టోబర్ 10, 11 తేదీలలో హైదరాబాద్ సంతోష్ నగర్ లో భారీ రాష్ట్ర మహాసభలు

గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

ట్యాంక్ బండ్ పై గిరిజన యోధుడు తాను నాయక్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి గిరిజన సమస్యలను పరిష్కరించాలి



**ప్రజా జ్యోతి అక్టోబర్ 7** తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు పదవ శ్రీను పిలుపునిచ్చారు కామేపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 10 11 తేదీల్లో హైదరాబాదులోనే సంతోష్ నగర్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని. రాష్ట్రంలో గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి వారికి రావలసిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి వారికి రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అధికారంలోకి రాకముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గిరిజన నాయకుడు తాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బాండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గిరిజనుల సమస్యలను పరిగణలోకి తీసుకొని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని బాధావ శ్రీను కోరారు

# వేంసూరు మండలం మర్లపాడులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం





**వేంసూరు: అక్టోబర్ 7 ప్రజాజ్యోతి** రానున్న ఖమ్మం--నల్గొండ--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే క్రమంలో వేంసూరు మండలం మర్లపాడులో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వేంసూరు మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ శ్రేణులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారి ఓటు నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, ఇతర గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి వారిని నేరుగా కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గ్రామాలు, మండలంలోని ప్రతి ప్రాంతంలో అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించి, ఎవరి ఓటు నమోదు కాలేదో గుర్తించి వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. దసరా సెలవుల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం నివసిస్తున్న పలువురు గ్రాడ్యుయేట్లు స్వగ్రామాలకు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో వారిని సంప్రదించి ఓటు నమోదు చేయించేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సండ్ర వెంకట వీరయ్య సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సండ్ర వెంకట వీరయ్య విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలు, యూత్ డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. వేంసూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ఘన విజయం సాధించడం సాధ్యమవుతుందని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వరకు నిరంతరం ప్రజల్లో ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఖమ్మం సర్కిల్ విద్యుత్ సరఫరాపై సమావేశం

## సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి




ఖమ్మం సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితులు, వినియోగదారుల సేవలు,నిర్వహణ,అభివృద్ధి పనుల పురోగతిపై ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితులు,విద్యుత్ అంతరాయాల నియంత్రణ,ఫీడర్ల పనితీరు,డీటీఆర్ ల వైఫల్యాలు--మరమ్మతులు,33ఎం/11ఎం లైన్ల నిర్వహణ,సబ్‌స్టేషన్ల పనితీరు,ఎనర్జీ ఆడిట్, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,డిమాండ్--కలెక్షన్స్, కొత్త సర్వీసుల విడుదల తదితర అంశాలను సమీక్షించారు.అలాగే టీజీ ఐ పి ఏ ఎస్ ఎస్ , పీఎం సూర్య ఘర్,పి ఎం – జే యు జి ఎ ,ఆర్ టి ఎఫ్ ఎం ఎస్ , ఐటీ, కమ్యూనికేషన్,వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న కొత్త సబ్‌స్టేషన్లు, 33/11ఎం లైన్ల నిర్మాణ పనులు,సివిల్ పనులు, లైన్ షిఫ్టింగ్ పనులు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడం, పనుల నాణ్యతను నిర్ధారించడం, విద్యుత్ అంతరాయాలను మరింత తగ్గించడం,వినియోగదారులకు నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా ట్రాన్స్‌కో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.రాంబాబు తో సమన్వయ సమావేశం నిర్వహించి, ఖమ్మం సర్కిల్ పరిధిలోని 33ఎం ఫీడర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా,ప్రతిపాదించిన వివిధ ఈ హెచ్ టి సబ్‌స్టేషన్ల మంజూరు, భవిష్యత్ విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా అదనపు విద్యుత్ సామర్థ్యం, ఈ హెచ్ టి నెట్‌వర్క్ బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని,వినియోగదారుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, రెవెన్యూ వసూళ్లను మెరుగుపరచడంతో పాటు పెండింగ్ అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్ ఏ ఓ జి .శ్రీధర్, డి ఇ వైరా వై .రమేష్, డి ఇ సత్తుపల్లి యల్ .రాములు , డి ఇ ఖమ్మం ఎన్ . రామారావు, డి ఇ ఖమ్మం రూరల్ సిహెచ్. నాగేశ్వరరావు ,డి ఇ మధిర బి . శ్రీనివాస్, డి ఇ ఎం.ఆర్.టి, కన్స్ట్రక్షన్ ఎ . కిరణ్ చక్రవర్తి ,ఇ ఇ సివిల్ జి . వెంకటేశ్వర్లు ఏవో, ఎక్సపెన్డిచర్ ఇ . మురళి, ఏవో రెవిన్యూ కె . శ్రీధర్, సబ్ డివిజన్ ఏ డి ఈ లు, ఏ ఏ ఓ లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులుగా శ్రీహరి సేవలు అభినందనీయం

### ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు



**మధిర ప్రజా జ్యోతి** మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈ ఓ) ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాటూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరిని పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో శ్రీహరిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ, మాటూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా శ్రీహరి అందించిన సేవలు ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, ప్రతిభను వెలికితీయడం, పాఠశాలల్లో సానుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో ఆయన ఎంతో అంకితభావంతో పనిచేశారని .మాటూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల శ్రేయస్సును ఎల్లప్పుడూ తన ప్రధాన లక్ష్యంగా భావిస్తూ, వారి చదువు, క్రీడలు, ప్రతిభా వికాసం, సమగ్ర అభివృద్ధికి నిరంతరం ప్రోత్సాహం అందించారని ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ, పాఠశాల అభివృద్ధికి అందరి సహకారాన్ని తీసుకుంటూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఆయన ప్రత్యేకత అని విద్యార్థుల పట్ల ప్రేమ, వృత్తి పట్ల అంకితభావం, సహచరుల పట్ల ఆత్మీయత, నాయకత్వ లక్షణాలు శ్రీహరిని ప్రత్యేకంగా నిలబెట్టాయని ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రాహీం, చేదే సునీత, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లావుడ్య రవికుమార్, లాల్ అహ్మద్, ఎం రఘు, ఎం పీ వి ఏ వి ప్రసాద్, నాగూర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రులందరూ ఓటును చేర్పించుకోవాలని పిలుపునిచ్చిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.




**మధిర ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు నిరుద్యోగులకు ఉద్యోగస్తులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయకుండా అందర్నీ మోసం చేశారని కావున ప్రతి గ్రామంలో పట్టణంలో ఉన్న పట్టభద్రుల ఓట్లను నమోదు చేసే విధంగా బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మాజీ పట్టణ అధ్యక్షులు పల్ల బోతూ వెంకటేశ్వరరావు మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ చావా వేణుబాబు సర్పంచ్ కంచం గోపి కౌన్సిలర్ వైవిఅప్పారావు ఉమామహేశ్వర్ రెడ్డి ఆళ్ల నాగబాబు వంకాయలపాటి నాగేశ్వరరావు భువనగిరి నారాయణ వేల్పుల శివ ముత్తవరపు ప్యారి పరిష శ్రీనివాసరావు చీదిరాళ్ల రాంబాబు పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2025 వేసవి సెలవుల్లో శిక్షణా తరగతలకు 2026 వేసవిలో సెన్సెస్ డ్యూటీ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరీ చేయాలి

### పి ఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి



**మధిర ప్రజా జ్యోతి** 2025 మే నెల 20 నుండి 24 వ తేదీ వరకు (5 రోజులు) మధిర లో జరిగిన ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు హాజరైన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2026 వేసవిలో సెన్సెస్ డ్యూటీ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఈ ఎల్ మంజూరీ చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి బుధవారం స్థానిక ఎంఈఓ శ్రీహరికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాసరావు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలే సుధాకర్ సిహెచ్ వి.రవికుమార్ ఎండి .జమీర్ మల్లెల శ్రీనివాస్ చేదే సతీష్ వి.రాములు, బీవీ బీఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా 'రియల్ ఎస్టేట్ రారాజు'

# డాక్టర్ కుంచపు రాంబాబు 44వ జన్మదిన మహోత్సవం

**సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి రియల్ ఎస్టేట్ సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగిన అసాధారణ విజేత 'శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్' మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కుంచపు రాంబాబు.**

**?విశ్వసనీయత,నాణ్యత,పారదర్శకతలకు మారుపేరుగా రియల్ ఎస్టేట్ రంగంలో చెరగని ముద్ర వేసిన దార్శనికుడు... జన్మదినం సందర్భంగా త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ సాక్షిగా వెల్లువెత్తిన అభిమానం**

**విరివిగా ఉచిత విద్యా, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు. అంబరాన్నంటిన 44వ జన్మదిన వేడుకలు:**







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన ప్రతిభతో, ఆధునిక విజన్‌తో రియల్ ఎస్టేట్ సామ్రాజ్య రారాజుగా వెలుగుందుతున్న 'శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్' అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకుడు డాక్టర్ కుంచపు రాంబాబు 44వ జన్మదిన వేడుకలు ఖమ్మం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత కోలాహలంగా,అంగరంగ వైభవంగా జరిగాయి.?ఈ శు భసందర్భంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ దిగ్గజాలు, వ్యాపార ప్రముఖులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖులు,మిత్రులు,శ్రీ జయ విలాసిని డెవలపర్స్ ఉద్యోగులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి డాక్టర్ కుంచపు రాంబాబుకు గజమాలలతో,పూలగుత్తులతో, శాలువాలు, స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించి జన్మదిన ఆశీస్సులు అందజేశారు.

**కష్టాల కడలి దాటి.. 'డాక్టర్ కుంచపు రాంబాబు'గా ఎదిగిన స్ఫూర్తిదాయక ప్రస్థానం:**

ఒక మారుమూల గ్రామంలో, ఏ రకమైన ఆస్తిపాస్తులు లేని సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కుంచపు రాంబాబు పయనం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. కష్టపడే తత్వమే పెట్టుబడి: చిన్నతనంలోనే పేదరికం యొక్క తీవ్రతను, సమాజంలోని హెచ్చుతగ్గులను కళ్లారా చూసిన ఆయన, అధైర్యపడకుండా కష్టపడే తత్వాన్ని, నిజాయితీని, ఆత్మవిశ్వాసాన్ని ఆయుధాలుగా చేసుకున్నారు. స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు: చిన్న చిన్న అడుగులతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, కఠిన శ్రమతో, అంకితభావంతో అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ రోజు వేలాది కుటుంబాలకు నీడనిచ్చే స్థాయికి చేరింది.

గౌరవ డాక్టరేట్ పురస్కారం: వ్యాపార రంగంలో ఆయన సాధించిన అపార విజయం, సమాజ శ్రేయస్సు కోసం ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక సంస్థలు ఆయనకు గౌరవ డాక్టరేట్ అందజేశాయి. దీంతో సాధారణ "కుంచపు రాంబాబు" కాస్త అత్యంత గౌరవనీయుడైన "డాక్టర్ కుంచపు రాంబాబు"గా సమాజంలోఉన్నతమైన గుర్తింపును పొందారు.?రియల్ ఎస్టేట్ రంగంలో నూతన శకానికి నాంది -- శ్రీ జయ విలాసిని డెవలపర్స్:



రియల్ ఎస్టేట్ రంగాన్ని కేవలం వ్యాపారంగా కాకుండా ప్రజల ఇళ్ల కలలను నిజం చేసే పవిత్రమైన బాధ్యతగా భావించారు డాక్టర్ కుంచపు రాంబాబు. ఆయన సారథ్యంలో వెలసిల్లిన 'శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్' అతి తక్కువ కాలంలోనే నమ్మకానికి చిరునామాగా మారింది.

విశ్వసనీయత – నాణ్యత: వినియోగదారుల నమ్మకాన్ని ఆస్తిగా భావించి చట్టబద్ధమైన అనుమతులు,సమయపాలన, అత్యాధునిక మౌలిక వసతులతో ప్రాజెక్ట్‌లను అందిస్తూ కస్టమర్ల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.

మధ్యతరగతి ఇళ్ల కలలకు ఊపిరి: తాను కూడా మధ్యతరగతి నుంచే వచ్చిన వ్యక్తి కావడంతో, సాధారణ పౌరులు సైతం సొంతింటి కలను నెరవేర్చుకునేలా అందుబాటు ధరలలో గృహ ప్రాజెక్టులు, ప్లాట్లను అందుబాటులోకి తెచ్చారు.

ఉద్యోగులకు ప్రాణప్రదం: శ్రీ జయ విలాసిని డెవలపర్స్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరినీ ఉద్యోగులుగా కాక తన సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. తను చిన్ననాటి నుంచి అనుభవించిన కష్టాలను గుర్తుంచుకుని, తోటి ఉద్యోగుల సుఖదుఃఖాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ తగిన గౌరవాన్ని, ఆర్థిక తోడ్పాటును అందిస్తూ సంస్థను ఒక కుటుంబంలా ముందుకు నడిపిస్తున్నారు.

**మానవసేవయే మాధవసేవ -- సేవారంగంలో రాంబాబు మార్కు:**

"సంపాదించిన దానిలో కొంతైనా సమాజానికి తిరిగి ఇవ్వాలి" అనే ఉత్కృష్టమైన భావన కలిగిన వ్యక్తి డాక్టర్ కుంచపు రాంబాబు. తన జన్మదినాన్ని కూడా ఆర్భాటాలకు పరిమితం చేయకుండా విస్తృత స్థాయి సమాజ సేవకు వేదికగా మార్చారు.

విద్యా రంగానికి తోడ్పాటు: నాణ్యమైన చదువుకు పేదరికం అడ్డుకాకూడదని భావించి అనేక మంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడంతో పాటు పుస్తకాలు, విద్యా సామగ్రిని ఉచితంగా అందజేస్తున్నారు. పాఠశాలలకు అవసరమైన బెంచీలు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. వైద్య రంగంలో బృహత్ సేవలు: నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు. ఆసుపత్రి ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి పునర్జన్మ నిచ్చారు. పలు ఆసుపత్రులకు ఉచిత మందులు, వైద్య పరికరాల విరాళాలు అందజేశారు. సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు: నిరుపేదలకు నిరంతర అన్నదానాలు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు మరియు ఆసరా ఇవ్వడంతో పాటు అనేక గ్రామాలలో దేవాలయాల నిర్మాణానికి అపారమైన విరాళాలు అందించారు.తన 44వ జన్మదిన వేడుకల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా నిర్వహించారు. ఉచిత వైద్య పరీక్షల శిబిరం: వేలాది మంది స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

భారీ అన్నదాన మహోత్సవం: విచ్చేసిన వేలాది మంది అభిమానులకు, పేదలకు, ఆశ్రమార్థులకు ఆప్యాయంగా అన్నదానం చేశారు. ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు: పలువురు పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. ఉద్యోగులు, అభిమానుల రక్తదానం: డాక్టర్ కుంచపు రాంబాబుపై ఉన్న ప్రేమాభిమానాలతో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ సిబ్బంది, అభిమానులు భారీ ఎత్తున రక్తదానం చేశారు.

**డాక్టర్ కుంచపు రాంబాబు ఆత్మీయ సందేశం**

ఈ సందర్భంగా డాక్టర్ కుంచపు రాంబాబు మాట్లాడుతూ

"నేను పుట్టిన ఊరు, పెరిగిన వాతావరణం, నేను చూసిన పేదరికం నన్ను ఎప్పుడూ కాలికి బంధంలా కాకుండా ముందుకు నడిపించే స్ఫూర్తిలా నిలిచాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినవాడిని కాబట్టి ప్రతి ఒక్కరి కష్టం నాకు తెలుసు.దేవుడు, ప్రజలు నాకు ఇచ్చిన ఈ హోదాను సమాజ శ్రేయస్సు కోసమే ఉపయోగిస్తాను. శ్రీ జయ విలాసిని డెవలపర్స్ కేవలం ఇళ్లను నిర్మించే సంస్థ కాదు నమ్మకాన్ని, బంధాలను నిర్మించే సంస్థ. నా ఈ 44 ఏళ్ల ప్రయాణంలో నాకు అండగా నిలిచిన నా కుటుంబానికి, నా ఉద్యోగులకు, నన్ను నమ్మిన కస్టమర్లకు మరియు నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. జీవితాంతం విద్యా, వైద్య, సేవా రంగాల్లో నిరుపేదలకు అండగా ఉంటాని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి నూతన శోభను తెచ్చి, ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ, సంపాదనలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకే అంకితం చేస్తున్న 'రియల్ ఎస్టేట్ రారాజు' డాక్టర్ కుంచపు రాంబాబు మరిన్ని సఫలీకృత విజయాలు సాధించి,ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని విచ్చేసిన ప్రముఖులు, అభిమానులు ఆకాంక్షించారు. ఖమ్మం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా ముగిసాయి.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవా సంకల్ప అభయాన్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్ అగన్ మిలన్ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలో రెండు అంగన్వాడి సెంటర్ లను స్థానిక బిజెపి నేతలతో కలిసి సందర్శించి అంగన్వాడి టీచర్ని ఆయాను మరియు ఆశ వర్కర్లను శాలువ తో సన్మానించి పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రధాని నరేంద్ర మోడీ అంగనవాడి సిబ్బందిని మరియు ఆశ వర్కర్లను సేవలను గుర్తించారని వారికి వివరించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం లబ్ధిదారులకు అందేలా చూడాలని చిన్నారులకు అవసరమైన టీకాలను సకాలంలో అందేలా చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొమ్మినేని కృష్ణారావు దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు మండల ఉపాధ్యక్షులు కాలసాని రాంబాబు మండల నాయకులు కాలసాని రాంబాబు (పెద్ద ) గ్రామ బూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరిలో కంకి నల్లి బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు పై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**



**పాలేరు ఆర్.సి అక్టోబర్ 07 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని కొత్తూరు గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. పంటను పరిశీలించిన అనంతరం వరి పంటలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు , కంకి నల్లి ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ చీడ పీడల నివారణకు తగిన చర్యలు పాటించాలని సూచించారు.బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు నివారణకు,స్ట్రెప్టోసైక్లిన్ 30 గ్రాములు ౦ కాపర్ ఆక్సీక్లోరైడ్ 200 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు.ఈ తెగులు కనిపించిన పొలాల్లో అధికంగా యూరియా వేయకుండా, పొలంలో నీటిని నిల్వ ఉంచకుండా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో కంకి నల్లి అధికంగా ఉందని దీని నివారణకు స్పైరోమెసిఫిన్ 22.9% ఎస్సీ 200 మి.లీ మందును 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలకంఠం, వ్యవసాయ విస్తరణ అధికారి రఘు రైతులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం.

**కరీంనగర్** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ని అభినందిస్తూ నేడు అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్, కరీంనగర్లో ఘనంగా సన్మానించారు.అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్ మరియు అలయన్స్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల అన్నారెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెర్మాల వెంకటేశ్వర్లు, చెర్మాల పల్లవి, పవన్ కుమార్ వైద్య. డా. ఎ. శ్రీనివాస్ , కొంజర్ల మహేష్,పూలాల శ్యామ్, చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ బృంద సభ్యులు, ఇతర ప్రముఖులు కోల అన్నారెడ్డి కి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## గ్రీన్ భద్రాద్రి స్ఫూర్తితో వరంగల్‌లో పర్యావరణ సంస్థ

**భద్రాద్రి కొత్తగూడెం** పర్యావరణ పరిరక్షణలో చేపడుతున్న కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. గ్రీన్ భద్రాద్రి స్ఫూర్తితో వరంగల్‌లోనూ పర్యావరణ పరిరక్షణకు అంకితమై పనిచేసే సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు కదారి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.మంగళవారం ఉదయం 11 గంటలకు భద్రాచలంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ భద్రాద్రి ఫౌండర్, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ ఐఏఎస్ సూచన మేరకు కదారి ఫౌండేషన్‌కు చెందిన కదారి శ్రీనివాసు, వారి మిత్రబృందం భద్రాచలానికి చేరుకుని గ్రీన్ భద్రాద్రి సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటడం, నాటిన మొక్కలను సంరక్షించడం, ప్రజల్లో పచ్చదనంపై అవగాహన కల్పించడం, విస్తృత స్థాయిలో పర్యావరణ కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాలపై గ్రీన్ భద్రాద్రి సభ్యులతో కదారి ఫౌండేషన్ ప్రతినిధులు చర్చించారు. వరంగల్‌లో కూడా గ్రీన్ భద్రాద్రి తరహాలో పర్యావరణ సంస్థను ఏర్పాటు చేసి, వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని వారు పేర్కొన్నారు.అనంతరం గ్రీన్ భద్రాద్రి బృందం, కదారి ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై తమ నిబద్ధతను చాటుకున్నారు. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ లయన్ భూపతిరావు, పళ్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జున రావు పాల్గొన్నారు.

## ఇల్లు పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత మున్సిపల్ వైస్ చైర్మన్ సమత, కౌన్సిలర్లు

**తూప్రాన్ :** మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి సమక్షంలో కౌన్సిలర్లు జైపాల్ నాయక్ రాములు తడి పొడి చెత్త బుట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాలుగో వార్డు కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ..ఇంటి పరిశుభ్రతనే ఆరోగ్యమని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని లేకుంటే ప్రజలు అనారోగ్యంతో వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, మన చుట్టూ ఉన్న పరిషత్ ప్రాంతాలు శుభ్రంగా ఉంటే అన్ని విధాల మంచిదని పేర్కొన్నారు.చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల మునిసిపాలిటీ సిబ్బందికి చెత్త నిర్వహణ సులభమవుతుందని అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంటాయని తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెలిమెల రాములు,కమిషనర్ రమేష్ కుమార్,మేనేజర్ శ్రీకాంత్ శానిటైజర్ ఆఫీసర్లు మధు విష్ణు మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో గాయపడిన చిన్నారులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ రావు

**ములుగు** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్, నాగలక్ష్మి దంపతుల చిన్నారులు నిహాస్వి (5), నిహాంత్ (2) ప్రమాదవశాత్తు చెత్తకుప్పల మంటలు తాకి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, వారి సోదరుడు కాకులమర్రి ప్రదీప్ రావు హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను నేరుగా వెళ్లి పరామర్శించారు.ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, తమ వంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావిరి చిన్నికృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి పొగలు

**బీబీనగర్** సికింద్రాబాద్?సిర్పూర్ కాగజ్నగర్ ఎక్స్ప్రెస్లో పొగలు రావడంతో ప్రయాణిలుకు కంగారు పడ్డారు. బీబీనగర్ రైల్వే స్టేషన్ వద్ద రైలుబ్రేకులు పట్టేయడంతో స్వల్ప మంటలు, పొగలు వచ్చాయి. అప్రమత్తమైన లోకో పైలెట్ రైలును నిలిపివేయడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రైల్వే సిబ్బంది మరమ్మతులు చేపట్టడంతో పరిస్థితి అదుపు లోకి వచ్చింది. మరమ్మతుల తరువాత రైలు సిర్పూర్ కాగజ్నగర్కు బయలుదేరింది.

## సికింద్రాబాద్లో నకిలీ డాక్యుమెంట్లతో స్థలాల రిజిస్ట్రేషన్.. ముఠా అరెస్ట్

**మేడ్చల్** నకిలీ డాక్యుమెంట్లతో స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న ముఠాను మల్కాజ్ గిరి ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. 1982 నాటి డాక్యుమెంట్లను సైతం సృష్టించి.. నకిలీ జీపీఏ డాక్యుమెంట్లు ముఠా తయారు చేసింది. పలు రకాల సేల్ డీడ్లతో విదేశాల్లో ఉన్నవారి ఆస్తులను కాజేసింది. ఎల్బీ నగర్లో మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పలు స్టాంప్ పేపర్లు, స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. అమెరికాలో ఉన్న వారి పేర్లతో నకిలీ డాక్యుమెంట్లు ముఠా సృష్టించినట్లు గుర్తించారు. ఎనిమిది చోట్ల నకిలీ డాక్యుమెంట్లతో మార్టిగేజ్ ప్రాపర్టీలను రిలీజ్ చేసినట్లు గుర్తించారు. ప్రాపర్టీల నకిలీ దందాపై ఫోకస్ పెట్టాం.. తప్పు చేసే వారిపై పీడీ యాక్ట్ పెడతామని సీపీ సుమతి అన్నారు.

## ఊపందుకున్న యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణాలు

**రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గాల్లో స్కూళ్లకు ప్లాన్**

**87 చోట్ల వివిధ దశల్లో పాఠశాలల పనులు**

**నిర్మాణాలకు రూ. 1,144.85 కోట్ల నిధులు విడుదల**

**హైదరాబాద్ :** విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాముఖ్యతనిస్తున్నారు. చదువుతోనే అన్ని రంగాల్లో మార్పు సాధ్యమని నమ్మిన సీఎం విద్యా శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బాల,బాలికలకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (వైఐఐఆర్ఎస్) ఏర్పాటుకు సీఎం శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో సమైక్యత, సమగ్రత చిన్నతనం నుంచే పెంపొందించాలనే భిన్నమైన ఆలోచనతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థులందరినీ ఒకే చోట కలిపి కులమతాలకతీతంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేలా వైఐఐఆర్ఎస్లకు రూపకల్పన చేశారు. ప్రతి శాసనసభనియోజకవర్గంలో రెండు వైఐఐఆర్ఎస్లు నిర్మించనున్నారు. ఇందులో ఒకటి బాలికలకు, మరొకటి బాలురకు కేటాయిస్తారు. తొలి విడతలో 105 నియోజకవర్గాల్లో ఒక్కో వైఐఐఆర్ఎస్ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.